Brainbox
learn easy

## I. విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. నీకు ఏ కాలం అంటే చాలా ఇష్టం? ఎందుకు?

జ. నాకు వేసవి కాలం అంటే చాలా ఇష్టం, ఎందుకంటే వేసవికాలంలో మామిడి పండ్లు ఎక్కువగా కాస్తాయి. మరియు రాత్రిపూట ఆరుబయట వెన్నెలను చూస్తూ చల్లని గాలిని ఆస్వాదిస్తాము.

## II. ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం:

1.కింది భావం వచ్చే వాక్యాలను పాఠంలో వెతికి రాయండి.

అ. నడుమంత్రపుసిరికి గర్వపడేవారి గర్వం నీరై సముద్రంలో కలిసిపోతుంది.

జ. నడుమంతరపున్ సిరి కుబ్బువారి గర్వోన్నతి నిల్వనీరయి మోహోదధి పాలయి పోదె.

ఆ. నెర్రెలిచ్చిన నేలంతా అద్దంవలె మారి నీడలు కనిపిస్తున్నాయి.

జ. నెటియలు వాటిన నేలనంతట నద్దములు దాపినట్లు నీడలు కనబడె.

ఇ. పటపటమని వడగండ్లు నేలమీదపడినాయి.

జ. పటపట వడగండ్లు పుడమిపై బడె,

ఈ. సంపన్నులు మేడల్లో హాయిగా గుర్రుపెట్టి నిద్రపోతున్నారు.

జ. ఉన్నత సౌధ గోపురపు టుయ్యేలమంచములందు తిన్నగా కన్నులు మూసి గుఱ్ఱుమని గాఢసుషుప్తిని మున్గియుండు సంపన్నులమీదికిన్

ఉ. నల్లని మబ్బులను చూడగానే గుడిసెలు, గుంజలు గడగడలాడుతున్నాయి.

జ. గుడిసెల కప్పు లో ప్పెడలె, గుంజలు పాదుల నూగులాడెడిన్ గడగడలాడుచున్నయవి కారుమొగుళ్లను గాంచినంత....

Brainbox learn easy

**2. కింది కవితను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**చిటపట చినుకుల వాన - చిరుజల్లై కురిసేనా**

**నేలంతా తడిపే వాన - హరివిల్లై విరిసేనా**

**జలజల గలగల పారే - సవ్వడి ఈ వాన**

**చెరువులు బావులు నిండుగ - నింపే ఈ వాన**

**పసిడి పంటలను ఇవ్వగా - పరుగెత్తే ఈ వాన**

**పరిసరాలను పచ్చదనంతో - నింపేటి ఈ వాన.**

అ. వాన ఎట్లా కురిసింది?

జ. వాన చిటపట చినుకులతో చిరుజల్లుగా

కురిసింది.

ఆ. వాన వేటిని నింపడానికి కురిసింది?
జ. వాన చెరువులు,బావులు నింపడానికి కురిసింది.

ఇ. వానవల్ల కలిగే లాభమేమిటి?
జ. వాన వల్ల పసిడి పంటలు పండుతాయి, పరిసరాలు పచ్చదనంతో నిండి ఉంటాయి.

ఈ.'పసిడి పంటలు' అనే పదంలో పసిడి అనే పదానికి సమానార్థక పదం ఏది?
జ. పసిడి అనే పదానికి సమనార్థక పదం - బంగారం.

ఉ. పై కవితలో ఉన్న జంటపదాలు ఏవి?
జ. చిటపట, జలజల, గలగల.

Brainbox learn easy

**<u>III. స్వీయరచన:</u>**
1.కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

అ. వర్షాల వల్ల ఏం జరుగుతుందో తెలుసుకున్నారు కదా! మరి శీతకాలంలో ఎట్లా ఉంటుంది.
జ. శీతాకాలంలో చలి ఎక్కువగా ఉంటుంది. చలిని తట్టుకోలేక అందరూ చలిమంటలు వేసుకుంటారు. పగలు సమయం తగ్గి రాత్రి సమయం ఎక్కువవుతుంది తొందరగా చీకటి పడుతుంది. శరీరం, కాళ్ళమడిమలు పగులుతాయి .

పెదవులు కూడా పగులుతాయి. తెల్లవరగానే సూర్యోదయం కూడ మనకు తెలియకుండా మంచు పొగ కమ్ముకొని సూర్యకాంతిని భూమి మీద పడకుండా చేస్తుంది.

ఆ. 'చిన్నని చొప్ప కప్పు గుడిసెల్ వడి కూలగ దాడిచేతువా?' అని కవి ఎందుకు అని ఉంటాడు?

జ. మేడలలో, భవంతులలో నివసించేవారిని వర్షం ఏమి చేయలేదు. వాళ్ళకు ఆ బాధ తెలియదు . వాళ్ళు ఇళ్లలో సుఖంగా జీవిస్తారు. బీదవారు గుడిసెలలో నివసిస్తారు. గుడిసెలు జొన్న చొప్పలతో కప్పబడి ఉంటాయి. వర్షం కురిస్తే తమ గుడిసెలు ఎక్కడ కూలిపోతాయో అని భయపడుతూ నిద్ర పోకుండా ఉంటారు. అందుకే కవి 'చిన్నని చొప్ప కప్పు గుడిసెల్ వడి కూలగ దాడిచేతువా?' అని ఉంటాడు.

Brainbox learn easy

ఇ. వర్షాల కోసం ఎవరెవరు ఎదురుచూస్తారు? ఎందుకు?

జ. వర్షాల కోసం ఆబాలగోపాలం ఎదురుచూస్తారు. మరియు రైతులు ఎదురుచూస్తారు. పశుపక్షాదులు ఆనందపడతాయి. ప్రకృతి పులకరిస్తుంది. వర్షాల వల్ల అందరికి మేలు జరుగుతుంది చెరువులు, బావులు, నదులు వర్షపు నీటితో నిండి ప్రవహిస్తాయి. తాగునీటికి , సాగునీటికి ఎలాంటి కొరత ఉండదు.

ఈ. డా|| పల్లా దుర్గయ్య గురించి రాయండి.
జ. డా|| పల్లా దుర్గయ్య వరంగల్ అర్బన్ జిల్లా మడికొండ గ్రామంలో జన్మించారు. ఈయన 1914-1983 మధ్య కాలానికి చెందినవాడు. ఈయనకు తెలుగు , సంస్కృతం, ఆంగ్ల భాషలలో పాండిత్యం ఉంది. "పాలవెల్లి, గంగిరెద్దు" మొదలగునవి ఈయన రచనలు.

2. పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి?
జ. మేఘాలు ఆకాశాన్ని కమ్మేసాయి.. చిటపట చినుకులతో వాన మొదలయింది. పటపటమని వడగండ్లు భూమిపై పడ్డాయి. పెద్దపెద్ద ఉరుములతో వర్షం కుండపోతగా కురుస్తుంది.

ఎడతెరిపి లేకుండా కురిసే వర్షంలో తడవకుండా ఉండేందుకు అందరు గొడుగు పడు తున్నారు. వేసవికాలంలో నెర్రెలిచ్చిన నేలంతా నీటితో నిండి అద్దాలు తాపినట్లు నీడలు కనిపిస్తున్నాయి . వర్షం కురియడంతో నేలంతా పచ్చదనంతో రామచిలుక వలె కనిపిస్తున్నది. ఆంబోతులు రంకెలు వేస్తున్నాయి . రైతులు వ్యవసాయం చేయడానికి సిద్ధపడ్డారు - ఇలా అన్ని జీవులలో ఆశలు నింపుతూ వర్షాకాలం వచ్చింది.

వర్షాలు పెద్దగా, నిరంతరంగా కురవడం వల్ల పేదవారు వారి గుడిసెలు ఎక్కడ కూలిపోతాయో అని బాధ పడుతూ నిద్రపోకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఇక వాన కూడా తన ప్రతాపాన్ని

Brainbox learn easy

ఎక్కడ చూపిస్తుందోనని కవి ఆవేదన చెందాడు.

పేదవారిని బాధ పెట్టవద్దని కవి వానదేవుని వేడుకున్నాడు. .

**IV. సృజనాత్మకత/ప్రశంస:**

1. మీకు నచ్చిన ప్రకృతి దృశ్యాన్ని వర్ణిస్తూ వ్యాసం రాయండి.

జ. గోదావరి జిల్లాలోని పచ్చని పంటలు, తోటలు, సముద్ర తీరాలు, జలపాతాలు ఎన్నో అందమైన ప్రదేశాలు ఉన్నాయి.

పచ్చని పైరులను, తోటలను చూస్తూ ఉంటే కనులకు అలసట ఉండదు.

సముద్ర తీరంలో సూర్యోదయం, సూర్యాస్తమయం ఎంతో రమ్యంగా ఉంటాయి. అక్కడి స్వచ్ఛమైన వాతావరణం నన్ను ఎంతగానో ఆకర్షించింది..

Brainbox learn easy

(లేదా)

2. ఎండాకాలంలోని వాతావరణాన్ని, ప్రజల స్థితిగతులను వర్ణిస్తూ వ్యాసం రాయండి.

జ. ఎండాకాలంలో ఎండలు ఎక్కువగా ఉంటాయి. ఎక్కువ శాతం వడదెబ్బలతో బాధపడుతుంటారు. బయట కాళ్లు నేలపై పెడితే బొబ్బలెక్కేంత వేడిగా ఉంటుంది. వడగాలులు వీస్తాయి. ఎండాకాలంలో

అగ్ని ప్రమాదాలు కూడా జరుగుతాయి. బావులు, చెరువులు, నదులు ఎండిపోతాయి. తాగునీరుకు, సాగునీరుకు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

ఎండలకు తట్టుకోలేక, ప్రజలు ఇళ్లలోనే ఉంటూ చల్లటి పానయలను సేవిస్తారు. గొడుగులను ఉపయోగిస్తారు. ఎండ వేడిని తట్టుకోలేక కొందరు ఎయిర్ కండిషనర్ గదులలో మరి కొందరు ఎయిర్ కూలర్ ల ముందు ఉంటారు.

## V. పదజాల వినియోగం

1. ముందు చదివిన పాఠాలనుండి కింది గుణింతాలతో కూడిన పదాలను వెతికి పట్టిక ఆధారంగా రాయండి.

Brainbox learn easy

| ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |

జ.

| ా | ి | ీ | ు | ూ | ె |
|---|---|---|---|---|---|
| బావుటా | విధి | నీలి | పురోగతి | మూకలు | రెక్కలు |
| లాఠీలు | చిత్రాంగుడు | స్త్రీలు | భుజానికి | పూలతోట | మెరుపు |
| రాత్రి | చినుకులు | దీపములతో | పులకరించి | భూసతి | పెద్ద |

| ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|
| చేను | సైనికులు | కోరికేస్తే | పోయి | ఔనౌను | వందనాలు |
| నేను | వైపు | రొప్పుతూ | లోపలికి | సౌధ | మంధరం |
| మేఘం | పైకి | బొబ్బ | గోపురపు | ఔను | నింగి |

## 2.కింది వాక్యాల్లో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.

అ. సోమనాద్రిరాజు కిరీటం వజ్రాలతో తాపడం చేయబడి ఉండేది.(అతికించడం)
ఆ.  కృషికులు పొద్దస్తమానం కష్టపడి పంటలు పండిస్తారు ( రైతులు)
ఇ. ఎండాకాలం మిద్దెపై పడుకుంటే పయ్యెర హాయిగా వీస్తుంది.   (గాలి)
ఈ. తొందరగా చేరుకోవాలంటే వడిగా నడవాలి. (వేగంగా)

## 3. కింది వాక్యాలు చదువండి. ఒకే అర్థం వచ్చే పదాలకింద గీత గీయండి.

అ. సముద్రం నీరు ఉప్పుగా ఉంటుంది. కానీ ఆ ఉదధి రత్నాలకు నిలయం. పయోధి దాటాలంటే ఓడ కావాలి.

Brainbox learn easy

ఆ. నింగిలోని చంద్రుడు వెన్నెల కురిపిస్తున్నాడు. అంబరమంతా నక్షత్రాలు పరుచుకున్నాయి.

ఇ. మనం భూమిని తల్లిగా భావిస్తాం. ఎందుకంటే అవని, మనం పుట్టడానికి, నివసించడానికి ఆధారం కనుక. అటువంటి పుడమిని మన స్వార్థం కోసం కలుషితం చేయకూడదు.

## 4. కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి

అ) బొబ్బలెక్కు        : ఎండాకాలంలో చెప్పులు

లేకుండా నేలపై నడిస్తే కాళ్ళు బొబ్బలెక్కుతాయి.
ఆ) అశ్రద్ధ : చదువుపై అశ్రద్ధ పనికిరాదు.
ఇ) పటపటల : పటపటమని వడగండ్లు భూమిపై పడ్డాయి.
ఈ) ఆశలుపొంగు: నేను ఉన్నత స్థాయిని చేరాలని మా తల్లిదండ్రుల్లో ఆశలుపొంగాయి.
ఉ) పులకరించు : రైతు పండించిన పంటను చూసి పులకరిస్తాడు.